క్లుప్తంగా

పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

హుజూర్‌నగర్ : ప్రభుత్వ పాఠశాలకు పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు అందించి, మౌలిక వసతులు కల్పించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ కీర్తి శివకుమార్ అన్నారు. ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం హుజూర్‌నగర్, చింతలపాలెంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను బంద్ చేయించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ పట్టణ అధ్యక్షులు సీహెచ్ గురునాథ్, నాయకులు పాపారావు, వినయ్, దుర్గ నాయక్, భాను, వీర తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

గరిడేపల్లి : జూలై 4, 5 తేదీల్లో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో నిర్వహించనున్న పీవైఎల్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో ఆ సభ ప్రచార పోస్టర్‌ను ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఆవిష్కరించారు. రాష్ట్ర 8వ మహాసభను విజయవంతం చేసేందుకు యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి కామళ్ల సుందరయ్య, డివిజన్ కోశాధికారి నరేష్, కామల్ల ఉదయ్, కామల్ల సంజీవ్, గోపి, కిశోర్.

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని తెల్లబెల్లి గ్రామ సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య కోరారు. సోమవారం గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శరత్‌బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఐ మాన్‌సింగ్‌కు సన్మానం

మఠంపల్లి : మండలంలోని పాతదొన బండతండాకు చెందిన భూక్యా మాన్‌సింగ్ హైదరాబాద్‌లో ఎస్ఐగా పనిచేస్తూ ఇటీవల సీఐగా పదోన్నతి పొందాడు. దీంతో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భూక్యాహనుమానాయక్ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన నాయకులు హైదరాబాద్‌లో మాన్‌సింగ్‌ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హనుమానాయక్ మాట్లాడుతూ మారుమూలగిరిజనతండాలో పుట్టి ఉన్నత ఉద్యోగాలు సాధించడంతోబాటుగా పుట్టిన ఊరుకు మరింత పేరుతేవాలని ఆకాంక్షించించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకలు కోటేష్‌నాయక్, స్వామినాయక్, రవినాయక్, చంటినాయక్, సురేష్‌నాయక్, హుస్సేన్‌నాయక్ పాల్గొన్నారు.

గోదాం నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వేపలసింగారంలో రూ.38 లక్షలతో 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణ పనులను పీఏసీఎస్ చైర్మన్ రాధాకృష్ణ, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డితో కలిసి అయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సారెడ్డి సీతరాంరెడ్డి, సీఈఓ లింగయ్య, రైతులు పాల్గొన్నారు.

నర్సింహులగూడెంకు బస్సు పునరుద్ధరణ

మునగాల: మండలంలోని నర్సింహులగూడెం గ్రామం నుంచి కోదాడకు ఆర్టీసీ బస్సును పునరుద్ధరిస్తున్నట్లు కోదాడ డిపో మేనేజర్ శ్రీ హర్ష తెలిపారు. మండల పరిధిలోని నర్సింహులగూడెం, రేపాల, కలకోవ గ్రామాలకు చెందిన విద్యార్థుల కోసం ఈ బస్సును పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన నర్సింహులగూడెం, రేపాల గ్రామాల సర్పంచ్‌లు కొప్పు ప్రమీల, పల్లె రమణ విద్యార్థులకు బస్ పాసులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందన పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవం



వెంకన్నను సన్మానిస్తున్న గ్రామస్తులు

మఠంపల్లి : మండలంలోని అవిరేణికుంట తండాలో గల శ్రీఅభయాంజనేయస్వామి, బొడ్రాయి 12వ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు ఆలయానికి గ్రానైటురాళ్ల, రాతిధర్వాజలు విరాళంగా అందించారు. దీంతో ఓజో ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న ఆధ్వర్యంలో సభ్యులు స్థానికంగా ఆలయంలో పూజలు చేసి రాతి దర్వాజలు , గ్రానైట్‌ను పరిశీలించారు. గ్రామస్తులు ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బాళ్కృష్ణనాయక్, నాగానాయక్, హేమ్లానాయక్, ఓజో సభ్యులు రామాంజిగౌడ్,సుదాకర్, సాయిబాబా, శివశంకర్, సైదులు, నాగరాజు, తదితరులున్నారు.

నిమ్మకు తెగులు.. ఆందోళనలో రైతులు

- ఎండుతున్న తోటలు
- నివారణ మందులు పిచికారీ చేసినా కనిపించని ఫలితం
- అవగాహన సదస్సులు నిర్వహించని ఉద్యానవన శాఖ

నడిగూడెం : నడిగూడెం మండలంలో నిమ్మ తోటలకు తెగులు, చీడ పీడల ఆశించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. నిమ్మ తోటలో సాగులో జిల్లాలో నడిగూడెం మండలంలో మొదటి స్థానంలో ఉంది. మండల కేంద్రంతో పాటు బృందావనపురం , వేణుగోపాలపురం, చెన్నకేశ్వాపురం, కరవిరాల, వెంకట్రాంపురం, కాగితరామచంద్రాపురం, నారాయణపురం, వల్లాపురం, రామాపురం, ఎకలాస్‌ఖాన్‌పేట, తదితర గ్రామాల్లో జిల్లాలో ఎక్కడా లేని విధంగా దాదాపు 2500 ఎకరాలకు పైగా నిమ్మ సాగులో ఉంది.

చీడ, పీడలతో ఎండిపోతున్న తోటలు

మండల వ్యాప్తంగా కొద్ది నెలలుగా సాగులో ఉన్న నిమ్మ తోటలకు చీడ, పీడలు ఆశించి తీవ్రంగా నష్టాన్ని కలుగజేస్తున్నాయి. అసలు ఆశించింది తెగులా, పురుగా అని తెలియక రైతులు ఇష్టారాజ్యంగా పురుగు మందులు, తెగుళ్ల మందులు పిచికారీ చేస్తున్నారు. అయినా అదుపులోకి రావడం లేదని రైతులు పేర్కొంటున్నారు. మండలానికి చెందిన పలువురు నిమ్మ రైతులు, కోదాడ, ఖమ్మం, కూసుమంచి, గుంటూరు ప్రాంతాల నుంచి పురుగు మందులు, తెగుళ్ల మందులను తీసుకొచ్చి పిచికారి చేస్తున్నారు. అయినా గానీ తెగుళ్లు అదుపులోకి రావడంలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఏళ్ల తరబడి ఎండుపుల్ల, తామరపురుగు, గజ్జి తెగుళ్లు, విపరీతంగా ఆశిస్తున్నాయి. పంట దిగుబడి అంతంత మాత్రమే వస్తుంది.



బృందావనపురంలో ఎండిపోతున్న నిమ్మ తోటలు

మూడేళ్లుగా నష్టాల బాటలోనే నిమ్మ

ప్రకృతి వైపరీత్యాల వల్లన భారీ ఈదురు గాలులతో పాటు చెట్లు కూలడం, కాయలు రాలడంఒ కొంత నష్టం వాటిల్లుతుంటే, మార్కెట్‌లో మద్దతు ధర పలకకపోవడంతో గత్యంతరం లేక దళారులు చెప్పిన ధరలకు విక్రయిస్తున్నారు. రోజు రోజుకూ పెట్టుబడులు పెరుగుతున్నాయని, ఆదాయం మాత్రం అంతంత మాత్రమేనని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత్యంతరం లేక విక్రయిస్తున్నామని పలువురు రైతులు అంటున్నారు.

సూచనలు చేసే వారు కరువు

మండలంలో మూడేళ్ల కిందటి వరకు మండలంలోని నిమ్మ సాగులో ఉన్న గ్రామాలైన చెన్నకేశవపురం, కరివిరాల, వేణుగోపాలపురం గ్రామాల్లో ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల ద్వారా రైతులకు నిమ్మ సాగులో మెళకువలపై అవగాహన సదస్సులను నిర్వహించేవారు. కానీ మూడేళ్లుగా ఉద్యానవనశాఖలో సిబ్బంది కొరత వలన అవగాహన కార్యక్రమాలను నిర్వహించడంలేదు. దీంతో రైతులకు అవగాహన లేకపోవడంతో పురుగు మందుల వ్యాపారులు ఇచ్చే మందులను మోతాదుకు మించి ఉపయోగిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి మండలంలో నిమ్మ సాగుపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని రైతులు కోరుతున్నారు.

రూ.12 లక్షలు ఖర్చు చేశా

ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా చీడ, పీడలైన తామర పురుగు, ఆకుముడత, ఎండు తెగులు ఇంకా పలు రకాల తెగుళ్లు ఆశించడంతో దాదాపు రూ.12 లక్షలకు పైగా పురుగు మందులను పిచికారీ చేశా అయినా అదుపులోకి రాలేదు. కాత కూడా అంతంత మాత్రమే కాసింది. దీంతో కనీసం మూడు లక్షల రూపాయల ఆదాయం కూడా రాలేదు.



– పాలడుగు ప్రసాద్, నిమ్మ రైతు, చెన్నకేశ్వాపురం

అవగాహన కల్పించాలి

మూడేళ్లుగా నిమ్మ సాగుపై అవగాహన సదస్సుల నిర్వహణ కరువైంది. శాస్త్రవేత్తల పర్యటన కూడా లేదు. దీంతో నిమ్మపై పురుగు, తెగులు ఆశించిందో తెలియక ఇష్టారాజ్యంగా తెగుళ్ల మందులను ఉపయోగిస్తున్నాం. రోజు రోజుకూ పెట్టుబడులు పెరుగుతున్నాయని కానీ మద్దతు ధర కూడా లేక నష్టపోతున్నాము. సంబంధిత అధికారులు స్పందించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి.



– గుజ్జర్లపూడి అర్జునరావు, నిమ్మ రైతు చెన్నకేశ్వాపురం

ధరణి పోర్టల్‌లో తప్పులను సవరించాలి



హుజూర్‌నగర్ : డీఏఓకు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ, రైతు సంఘంనాయకులు

హుజూర్‌నగర్ : ధరణి పోర్టల్‌లో ఉన్న 47 తప్పులను సవరించి రైతుల ఇబ్బందుల నుంచి కాపాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పంటల రుణమాఫీ, ధరణలో తప్పుల సవరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం హుజూర్‌నగర్ డో కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్‌డీఓ కార్యాలయ డీఏఓ ప్రభాకర్‌రావుకు అందజేసి మాట్లాడారు. ఏక కాలంలో రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరారు. గత 30, 40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న వాస్తవ పోడు రైతులందరికీ పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. కేవలం పది మందికో 20మందికో ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూస్తే పోడు రైతుల పక్షాన సీపీఐ పోరాటం చేస్తుందని చెప్పారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు మాట్లాడారు. రాష్ట్రంలో అనేక చోట్ల కల్తీ విత్తనాలను గుర్తించి పట్టుకుంటున్నప్పటికీ సంబంధిత వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం లేదని అటువంటి వారిపై పీడీ యాక్టు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పోజు సూర్యనారాయణ, పార్టీ కార్యవర్గ సభ్యులు ధనుంజయ నాయుడు, పోకల వెంకటేశ్వర్లు, దేవర మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, నాయకులు వై రమేష్, ఎం నరసయ్య, డి సత్యనారాయణ, శ్రీనివాస్, ఎ పున్నయ్య, జె వెంకన్న, పి వెంకటరెడ్డి, కష్ణ, ఉమా, పద్మ, వెంకటేశ్వర్లు, బిక్షం నాయుడు, నరసయ్య, వాసుదేవరావు, సైదులు, శ్రీనివాస్ రెడ్డి, అప్పయ్య, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సొంపంగు కిరణ్ ఆశయ సాధనకు కృషిచేయాలి



కిరణ్ స్మారక స్థూపాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

మునగాల: సీపీఎం నాయకులు సొంపంగు కిరణ్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషిచేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, కోట గోపి కోరారు. సొంపంగు ప్రథమ వర్ధంతి పందర్భంగా సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన స్థూపాన్ని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి చందా చంద్రయ్య, అనంతగిరి మండల పార్టీ కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, మండల కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి కొండారెడ్డి, షేక్ సైదా, శాఖా కార్యదర్శులు మారం వెంకటరెడ్డి, మారం ఉదయమ్మ, వార్డు సభ్యులు ఉబ్బపల్లి సత్యనారాయణ, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సొంపంగు కిరణ్ తల్లిదండ్రులు సొంపంగు శరబంద-ఉదయమ్మ, పలువురు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏక కాలంలో రైతులకు రుణ మాఫీ చేయాలి



పాలకవీడు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

నేరేడుచర్ల : ఏక కాలంలో రైతులకు రుణమాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన రైతు సంఘం ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ధర్నా చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడారు. అనంతరం మండల తహసీల్దార్‌కు సరితకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, మండల పార్టీ కార్యదర్శి సిరికొండ శ్రీను, రైతు సంఘం నాయకులు తిరుపతయ్య మీనయ్య, రామయ్య, శ్రీను, జాని, ఏసు, వెంకన్న పాల్గొన్నారు.

పాలకవీడు : రైతులకు ఏక కాలంలో పంట రుణాలు మాఫీ చేయాలని సీపీఎం మండల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ పిలుపు మేరకు ఏక కాలంలో పంట రుణాలు మాఫీ చేయాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ శ్రీదేవికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అనంతప్రకాష్, నాయకులు పగడాల మట్టేష్, మల్లారెడ్డి, వీరభద్రం, ధనమూర్తి, ఏసురత్నం, కాశయ్య పాల్గొన్నారు.

మోతె : ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం సభ్యుడు మట్టిపల్లి సైదులు సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో రెండోసారి గెలిచి నాలుగున్నరేళ్లు పూర్తవుతున్న నేటికీ రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీ పెరిగి రైతులు అప్పులపాలవుతున్నారని తెలిపారు. .లక్ష వరకు రుణాలు వెంటనే మాఫీ చేయాలన్నారు.

వికలాంగులకు రుణాలు మంజూరు చేయాలి

గరిడేపల్లి : రూ.లక్ష ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకున్న వికలాంగులందరికీ ప్రత్యేకంగా రుణాలు మంజూరు చేయాలని భారత వికలాంగుల కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. సోమవారం స్థానికంగా నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీ వికలాంగుల రుణాల కోసం ఇప్పటికే బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను కలిసి విజ్ఞప్తి చేశామని తెలిపారు. దరఖాస్తు చే సుకున్న ప్రతి వికలాంగుడికి రూ.లక్ష రుణాన్ని మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు గుర్రం నరేష్‌రెడ్డి, కుర్ర గోపియాదవ్, నాగమణి, పెండెం పుల్లయ్య, విజయలక్ష్మి పాల్గొన్నారు.

సకాలంలో పెన్షన్ ఇవ్వాలని రిటైర్డ్ ఉద్యోగుల ధర్నా



హుజూర్‌నగర్ : తహసీల్దార్ జయశ్రీకి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు



కోదాడరూరల్ : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

మునగాల : రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర, జిల్లా కమిటీ పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి ఓ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం మునగాల మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు శాఖమూడి అప్పారావు, బోళ్ల ప్రతాపరెడ్డి మాట్లాడారు. రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు ఈహెచ్ఎస్ నగదు రహిత వైద్యసౌకర్యం విధానాన్ని పునరుద్ధరించాలని, రెండు విడతల డీఏను తక్షణమే విడుదల చేయాలని, పీఆర్సీ కమిటీని వేయాలని, కమ్యూటేషన్ కాలాన్ని 12ఏళ్లకు కుదించాలని, ప్రతినెల ఒకటో తేదీన పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు ఓరుగంటి రవి, జెట్టి వీరారెడ్డి, కె.సంజీవరావు, నర్రా సత్యనారాయణరెడ్డి, డీ.వెంకటరెడ్డి, ఆర్.బుచ్చిరెడ్డి, సీహెచ్.నర్సిరెడ్డి, కొప్పుల వెంకటనరసింహారెడ్డి, నర్సయ్య, భద్రాచలం, సరోజిని, లక్ష్మి, పిచ్చమ్మలు పాల్గొన్నారు.

ఒకటో తేదీన పెన్షన్ ఇవ్వాలి

హుజూర్‌నగర్ : ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీన పెన్షన్ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు అన్నారు. ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం హుజూర్‌నగర్‌లో రిటైర్డు ఉద్యోగుల సంఘ భవనం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ జయశ్రీకి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చెన్నా సోమయ్య, నాయకులు మోహీనుద్దీన్, ఎంబీ దేవదానం, హన్మంతరావు, ఎంఎస్ఎస్ రాజు, కేవీఎస్ మూర్తి, పురుషోత్తం, కోటయ్య, సత్యనారాయణ, పాల్గొన్నారు.

కోదాడరూరల్ : పెన్షనర్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కోదాడ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతు రిటైర్డ్ ఉదోగ్యుల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తహసీల్దార్‌కు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ కార్యదర్శి లక్ష్మీనర్సయ్య, సత్యనారాయణ, వరప్రసాదరావు, నరసయ్య, భ్రమరాంబ, లక్ష్మీరాజ్యం, తిరుపతమ్మ, రఘు తదితరులు ఉన్నారు.

నడిగూడెం : విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు ఎండీ ఖలీల్ అహ్మద్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి దున్నా అంజయ్య, నాయకులు ఎండి.ఇబ్రహీం, తూము వెంకటేశ్వరరావు, వేపూరి రా ములు, యల్.బాలాజీ, హబీబుద్దీన్, జి.వి.శాస్త్రి, వీరయ్య, వెంకన్న, గురులింగం, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నేరేడుచర్ల మండల అధ్యక్షులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన నేరేడుచర్ల రిటైర్డ్స్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రెండో పీఆర్‌సీని నియమించి 2023 నుంచి ఐఆర్ చెల్లంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో రిటైర్డ్స్ ఉద్యోగులు సత్యనారాణ, కోలశారికారి సుభాష్‌చంద్రబోసు, గౌరవ అధ్యక్షులు విరభ్రరావు, మొయినోద్దీన్, శ్రీరాములు, వీరారెడ్డి, రామస్వామి, రాంమ్మూర్తి, సుందరయ్య, లక్ష్మారెడ్డి, జయసుందర్‌రావు, సీతారామారావు, థేరిస్సా, సోములు తదితరులున్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

నేరేడుచర్ల : నేరేడుచర్లలో నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో వంద రోజులుగా దీక్ష చేస్తున్న పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నేరేడుచర్ల మున్సిపాలిటీలోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేయగా మూడు రోజుల కిందట పోలీస్, రెవెన్యూ అధికారులు దౌర్జన్యంగా తొలగించడంతో పేదలు రోడ్డున పడ్డారన్నారు. గుడిసెలను తొలగించడంతో ఎండకు, వానకు ముగ్గుతూ చిమ్మ చికట్లో నివాసముంటున్న వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంతో పెద్ద ఎత్తు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

కోదాడఅర్బన్ : ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని నిషేధించాలని, అలాగే ప్లాస్టిక్ రహిత వస్తువులను వినియోగించాలని కోదాడ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావులు సూచించారు. సోమవారం సాయంత్రం కోదాడలో ఏఐఎంసీటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బయో డీ గ్రేడ్ వస్తువుల స్టోర్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్లాస్టిక్ వస్తువుల వల్ల పర్యావరణం కలుషితమువుతుందని, దీనిని నివారించాలంటే ప్లాస్టిక్ రహిత వస్తువుల వాడకాన్ని ప్రోత్సహించాలన్నారు. ఆ దిశగా ఏఐఎంటీసీ చేస్తున్న ప్రయత్నాన్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, అనంతారపు బ్రహ్మం, ఈదల కృష్ణయ్య, షేక్ రహీం, సంస్థ చైర్మన్ ఎండీ షరీఫ్, సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జానీ, మార్కెటింట్ సిబ్బంది ఉదయ్య, అలీ, రామకృష్ణ, రామరాజు పాల్గొన్నారు.



బయో డీ గ్రేడ్ వస్తువులను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి

వెంకటేశ్వర్లు మృతి తీరని లోటు

నేరేడుచర్ల : యూటీఫ్ సీనియర్ నేత బుడిగే వెంకటేశ్వర్లు మృతి తీరని లోటని ఎంఈఓ పానుగోతు చత్రునాయక్ అన్నారు. సోమవారం చత్రునాయక్ నేరేడుచర్లలో ఆయన మృతదేహాన్ని ఎంఈఓ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. బుడిగే వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పని చేశారన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తేన్నామన్నారు. ఈ కార్యక్రమంలో గీత పనివారాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధనుంజనాయుడు, శాంతి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెవీఎల్, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ జాతీయ సమితి సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, చిలకరాజు శ్రీను, సింహాద్రి, నాయకులు నర్సింహ్మారావు, బాల సైదిరెడ్డి, సైదులు, కోటి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, పానుగొడు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ, గరిడేపల్లి మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.



వెంకటేశ్వర్లు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఈఓ చత్రునాయక్

30నుంచి గిరిజన రైతులకు పోడు పట్టాలు

మఠంపల్లి : మండలంలోని పలు తండాల పరిధిలో పోడుభూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు ప్రభుత్వం ఈనెల 30నుంచి పట్టాలివ్వనున్నట్లు ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని గుర్రంబోడుతండా, కృష్ణాతండా తదిర గ్రామాల పరిధిలో పోడుభూములను పరిశీలించి మాట్లాడారు. చాలా ఏళ్ల తరువాత తెలంగాణా ప్రభుత్వంమాత్రమే గిరిజనులకు మేలుచేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం రైతు బంధు కూడా వానాకాలం సాగుకు ఇవ్వడం జరుగుతుందన్నారు. సర్పంచ్ పార్వతీరామారావు, మాజీ ఎంపీపీ కొండానాయక్, లిఫ్టుచైర్మన్ మట్టూనాయక్, రంగానాయక్, దస్రూనాయక్, బాలునాయక్, గిరిజనరైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ పార్వతీకొండానాయక్

రాబోయే ఎన్నికల్లో మాదిగలకు అధిక సీట్లు ఇవ్వాలి

కోదాడఅర్బన్ : రాబోయే ఎన్నికల్లో మాదిగలకు జనాభా దామాషా ప్రకారం అన్ని పార్టీలు సీట్లు కేటాయించాలని టీఎమ్మార్పీస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతాబాబు మాదిగ కో రారు. . సోమవారం స్థానిక హుజూర్‌నగర్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఈనెల 30న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న టీఎమ్మార్పీఎస్ రాజ్యాధికార బహిరంగ సభ కరపత్రాలను ఆయన స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన హామీలను నిలబెట్టువాలన్నారు. అలాగే ఈ బహిరంగ సభను పెద్ద ఎత్తు నవి జయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు, పంది ఏసు, పిడమర్తి బాబురావు, పంది ఏసు, బాబురావు, వెంకయ్య, వేణు, సతీష్, శ్రీకాంత్, గోపి, చింటూ తదితరులు పాల్గొన్నారు.



రాజ్యాధికార బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

బీసీ సంఘం సమావేశాన్ని జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్ : కోదాడలోని పెరిక హాస్టల్లో జూలై 1న నిర్వహించనున్న బీసీ సంక్షేమ సంఘం జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘ జిల్లా కమిటీ కన్వీనర్ ధనుంజయ నాయుడు కోరారు. సోమవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన ఆ సంఘం పట్టణ, మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూలై 1న నిర్వహించే సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కష్ణమాచారి హాజరవుతున్నారని తెలిపారు. సంఘ ముఖ్య నాయకులు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

అదనపు బస్సు కోసం విద్యార్థుల రాస్తారోకో

నడిగూడెం : మండల పరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్ వరకు అదనపు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కరివిరాలలో విద్యార్థులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ప్రస్తుతం కోదాడ డిపో నుంచి ఒక బస్సు వస్తుందని, 250 మంది విద్యార్థుకు ఆ బస్సు సరిపోవడంలేదని, దీంతో వివిధ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు స్పందించి మరొక బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దార లోకేష్, వేణు, దేవేందర్, వినోద్, విద్యార్థులు పాల్గొన్నారు.



కరివిరాలలో రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

విద్యుదాఘాతంతో గేదె మృతి

గరిడేపల్లి : గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో రైతు ముంగి జానకీ రాములు చెందిన గేదె సోమవారం మేతకు తీసుకెళ్లగా అక్కడ విద్యుత్ తీగలు విద్యాఘాతానికి గురై అక్కడే మృతిచెందింది. రాఘవాపురం గ్రామానికి వెళ్లే దారి వద్ద నాల్గొ నంబరు పక్కన కరెంటు స్థంభం నుంచి తీగ కిందకి వేలాడటంతో యాథావిధిగా ఉదయం పంట పొలాల్లోకి దిగడంతో విద్యుత్ వైర్లు తగిలి మృతి చెందిందని బాధిత రైతు వాపోయాడు. గేదె మృతి చెందడంతో రూ.60 వేల వరకు నష్టపోయామన్నారు. వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కో రారు.

పాఠశాలలో మరుగుదొడ్ల డోర్లు ధ్వంసం

మునగాల : మండలంలోని నర్సింహాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆకతాయిలకు అడ్డాగా మారింది. కొందరు ఆకతాయిలు రాత్రి వేళల్లో మద్యం సేవించి ఖాళీ సీసాలు పాఠశాల ఆవరణలోనే వదలివేయడమే కాక అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పలువురు గ్రామస్తులు ఆరోపించారు. ఆదివారం సెలవుదినం కావడంతో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాలలో పూటుగా మద్యం సేవించి ఖాళీ సీసాలను వదిలివేయడమేగాక బాత్‌రూం, మరగుదొడ్ల తలుపులను ధ్వంసం చేశారు. పాఠశాలలో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టాలని సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ కోరారు.



గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన డోర్లు